TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 81 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.16.10.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తికి ఘననివాళ్లు

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: మేఘా కృష్ణారెడ్డి మాతృమూర్తి పురిటిపాటి విజయలక్ష్మికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్‌తో పాటు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ నెల 5న విజయలక్ష్మి తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆమె సంస్మరణ కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, బండి సంజయ్, మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి ఆర్ రఘురామకృష్ణంరాజు, తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, మహమ్మద్ అలీ షబ్బీర్, ఎంపీలు సీఎం రమేష్, కే.రఘువీర్‌రెడ్డి, డీకె అరుణ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు తన్నీరు హరీశ్‌రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, సినీ నటులు కొణిదెల చిరంజీవి, దగ్గుబాటి వెంకటేష్, మాజీ ఎంపీలు కేవీపీ రామచంద్రరావు, ఏపీ జితేందర్ రెడ్డి, మధుయాష్కీ గౌడ్, తెలంగాణ హౌమ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి సీవీ ఆనంద్, సినీ నిర్మాత దగ్గుబాటి సురేష్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణ, మై హౌమ్ గ్రూప్ సంస్థల చైర్మెన్ జూపల్లి రామేశ్వరరావు, వైఎస్ఆర్ సీపీ నేత బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, టీడీపీ నేత జేసీ పవన్ రెడ్డి తదితర ప్రముఖులు విజయలక్ష్మికి నివాళులర్పించారు. ఎంఈఐఎల్ సీఈఓ పీవీ సుబ్బారెడ్డి, కుమార్తె ప్రసన్న, సోదరుడు పీపీరెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రంగాలకు చెందిన అధికార, అనధికార ప్రముఖులు మేఘా సంస్థ అధికారులు, సిబ్బంది విజయలక్ష్మికి నివాళులర్పించారు.



# చిక్కడపల్లి లైబ్రరీ వద్ద ఉద్రిక్తత





ముషీరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్ చిక్కడపల్లిలోని సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు, నిరుద్యోగ సమస్యపై చర్చించేందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత మంగళవారం సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్దకు వచ్చారు. ముందే విషయం తెలుసుకున్న పోలీసులు ఆమె లైబ్రరీలోనికి ప్రవేశించకుండా గేటుకు తాళం వేయడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కవిత వెంట వచ్చిన జాగృతి నాయకులు గేటు బద్దలు కొట్టి లోనికి ప్రవేశించారు. అనంతరం అక్కడ విద్యార్థులతో కలిసి కవిత నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు విద్యార్థులకు అన్యాయం చేశాయి కాబట్టే ప్రతిపక్షంలో ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులకు అన్యాయం చేయాలని చూస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. విద్యార్థులతో ప్రశాంతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడానికి వస్తే పోలీసులు ఉద్రిక్త పరిస్థితి సృష్టించారని అన్నారు.

లైబ్రరీ గేటులోనికి రానివ్వకుండా అడ్డుకున్నారని, లోనికి ప్రవేశించినా లైబ్రరీలోకి వెళ్లకుండా నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రూప్-1 అవకతవకలపై కోర్టులో విచారణ జరగనుందని, సింగిల్ జడ్జిమెంట్ ఏదైనా, అందుకు కట్టుబడి ఉండాలని కవిత కోరారు. తెలుగు భాషలో పరీక్ష రాసిన విద్యార్థులు అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారన్నారు. నష్టపోయిన వారిలో పోలీసుల పిల్లలు కూడా చాలామంది ఉన్నారని, తమరు ప్రభుత్వానికి వత్తాసు పలకడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పిల్లలకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లేదని, అటువంటి ప్రభుత్వాన్ని ఏ విధంగా రక్షిస్తారని ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలకు పాత నోటిఫికేషన్ ఇచ్చిందని, కొత్తగా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని తెలిపారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. డివిజన్ బెంచ్‌లో విద్యార్థులకనుగుణంగా తీర్పు రాకపోతే సుప్రీంకోర్టు వరకు విద్యార్థుల వెంటే ఉండి నడుస్తామన్నారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా గ్రూప్-1ను రద్దు చేయాలని కోరారు.

## మరోసారి ఉద్యోగులపై అమెజాన్ వేటు

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: ప్రముఖ ఇ - కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వందరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

# స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించండి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు ఇవ్వాలంటూ మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం కొత్త కొమ్ముగూడెం గ్రామానికి చెందిన రెంక సురేందర్ అనే వ్యక్తి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 9న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో ఎన్నికల ప్రక్రియను నిలిపివేయలేదనీ, కేవలం 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన జీవోలు 9, 41, 42లపై మాత్రమే స్టే విధించిందని పిటిషనర్ న్యాయవాది నలిమెల వెంకటయ్య పేర్కొన్నారు. 9వ తేదీన వెలువరించిన హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ కొనసాగించాలనీ, వివిధ జడ్జిమెంట్లను ప్రస్తావిస్తూ 50 శాతం రిజర్వేషన్లు మించకుండా ముందుకు వెళ్లాలన్నారు. అయితే రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టు ఉత్తర్వులకు భిన్నంగా స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తిగా నిలిపివేసిందన్నారు. కోర్టు ఉత్తర్వులు పదవ తేదీన వెలువడినప్పటికీ, హడావుడిగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 9వ తేదీనే ఎన్నికల ప్రక్రియను నిలిపివేసిందని హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యిందనీ, అన్ని జిల్లాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారనీ, నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలైందనీ, ఆ తర్వాత ఎన్నికలను నిలిపివేయడం చెల్లదని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించడం ఇప్పటికే రెండు సంవత్సరాలు ఆలస్యమైందనీ, వెంటనే ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో స్థానిక సంస్థల్లో పాలన మరుగున పడిందన్నారు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన రాజకీయ పార్టీలు తమ సొంత లాభం కోసం వివిధ కారణాలతో ఎన్నికల ప్రక్రియను తీవ్ర జాప్యం చేస్తున్నాయని చెప్పారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు ఒకటి, రెండు రోజుల్లో విచారణ చేసే అవకాశముంది.

కేంద్ర రాష్ట్రాలకు నోటీసులు

వికారబాద్ జిల్లా దామగుండం ఈఎల్ఎఫ్ రాడార్ ప్రాజెక్ట్ సెంటర్‌కు కేంద్రానికి సుమారు 3 వేల ఎకరాల అటవీ భూమి కేటాయింపు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. కౌంటర్లు దాఖలు చేయాలనీ, గతంలో సమర్పించిన వివరాలకు అదనపు వివరాలివ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. బయో డైవర్సిటీ యాక్ట్ కమిటీ పని చేస్తోందో, లేదో చెప్పాలని కోరింది. ఫారెస్ట్ ల్యాండ్ కేటాయింపు నేపథ్యంలో అదనపు అటవీ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అడిగింది. దామగుండం ఫారెస్ట్ ప్రొటెక్షన్ జేఏసీ వేసిన పిటిషన్‌పై విచారణను నవంబర్ 13కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ బెంచ్ ఆదేశించింది. 2020 నాటి పిటిషన్‌లో ఇప్పటి వరకు రాష్ట్రం కౌంటర్ వేయలేదనీ, కేంద్రం వేసినప్పటికీ అందులో వివరాలు పూర్తిగా లేవని అమికస్‌క్యూరీ చెప్పారు. దీంతో డివిజన్ బెంచ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరోసారి నోటీసులు ఇచ్చింది.

గ్రూప్-1పై స్టే పొడిగించిన హైకోర్టు

గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియను నిలిపేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఆర్డర్ అమలును నిలిపివేస్తూ ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన స్టే ఆర్డర్‌ను బుధవారం పొడిగించింది. ప్రతివాదులు తమ వాదనలతో కౌంటర్లు దాఖలు చేయకపోవడంతో విచారణను నవంబర్ 18కి వాయిదా వేసింది. గ్రూప్-1 మెయిన్స్ ఆన్సర్ షీట్లను మోడరేషన్ విధానంలో పున్ణమూల్యాంకనం చేశాకే నియామకాలు చేయాలని సింగిల్ జడ్జి తీర్పు చెప్పారు. అలా చేయకపోతే తిరిగి మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్‌సీని ఆదేశించింది. ఈ తీర్పును రద్దు చేయా లంటూ టీజీపీఎస్సీ, అర్హత పొందిన అభ్యర్థులు వేరువేరుగా వేసిన అప్పీళ్లను బుధవారం చీఫ్ జస్టిస్ ఏకే సింగ్ ఆధ్వర్యం లోని డివిజన్ బెంచ్ విచారించింది. మెయిన్ కేసులోని పిటిషనర్లు రాతపూర్వక వాదనలు దాఖలు చేయక పోవడంతో విచారణను వాయిదా వేసింది. అప్పటి వరకు మధ్యంతర ఉత్తర్వులను పొడిగిస్తున్నట్లు ప్రకటించింది.

పిటిషన్ డిస్మిస్ : యాదాద్రి నుంచి రెస్క్యూ ఆపరేషన్‌లో రక్షించిన ఇద్దరు బాధిత మహిళలను విడిపించాలని జువెనైల్ జస్టిస్ యాక్ట్ కింద దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. బాధితురాలి స్నేహితురాలినని పిటిషనర్ చెబుతున్నా.. ఆమె హౌదాపై స్పష్టత లేదని తెలిపింది. యూసుఫ్‌గూడలోని స్టేట్ హౌమ్‌లో బాధితులను విడుదల చేయాలని యాదగిరిగుట్టకు చెందిన అంజలి హెబియస్ కార్పస్ పిటిషన్ వేయగా, దీనిని జస్టిస్ మౌషుమి భట్టాచార్య, జస్టిస్ గాడి ప్రవీణ్‌కుమార్ ధర్మాసనం కొట్టివేసింది. బాధితుల స్నేహితులు హెబియస్ కార్పస్ పిటిషన్ వేయరాదని చెప్పింది.

జంతుహింస నివారణ చర్యలు తీసుకోవాలి : సదర్ పండుగకు అనుమతి ఇచ్చే ముందుకు చట్ట ప్రకారం జంతు హింస నివారణ చర్యలు తీసుకోవాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశించింది. జంతు హింస నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని పశు సంవర్ధకశాఖ ముఖ్య కార్యదర్శి, హైదరాబాద్, సైబరాబాద్, రామగుండం పోలీస్ కమిషనర్లను ఆదేశించారు. సదర్ పండుగ పేరుతో జంతు హింస జరుగుతోందంటూ వినతిపత్రం ఇచ్చినా డీజీపీ చర్యలు తీసుకోలేదనంటూ కరీంనగర్ జిల్లాకు చెందిన గౌతం వేసిన పిటిషన్‌ను జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ బుధవారం విచారించారు. జంతు హింస నివారణా చట్టాన్ని ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలని పిటిషనర్ కోరారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ, సదర్ అనుమతి మంజూరు చేసేముందు పిటిషనర్ వినతి పత్రంలోని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. విచారణ 27కు వాయిదా వేశారు.

నారాయణ్‌పేట-కొడంగల్ ప్రాజెక్టుపై పిటిషన్ డిస్మిస్

నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కాంట్రాక్ట్‌ను సవాల్ చేస్తూ కాంగ్రెస్ మాజీ సభ్యులు బక్క జడ్సన్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. పిటిషన్‌ను నెంబర్ కేటాయింపు దశలోనే డిస్మిస్ చేసింది. కాంగ్రెస్‌లో ఉండగా పిటిషన్ వేయకుండా ఆ పార్టీ నుంచి బయటకు వచ్చాక పిటిషన్ వేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించింది. రాజకీయ ఉద్దేశాలతో దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణ చేయమని చెప్పింది. పిటిషనర్‌కు పిటిషన్ వేసే అర్హత లేదని చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ బెంచ్ తీర్పు చెప్పింది. కాంగ్రెస్ ఎన్నికల బాండ్‌లు సమర్పించడంతో సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు కాంట్రాక్ట్‌ల విలువను పెంచేశారని పిటిషనర్ వాదన. కాంగ్రెస్ పార్టీలో ఉండగా పిటిషన్ ఎందుకు దాఖలు చేయలేదని హైకోర్టు ప్రశ్నించి నెంబర్ ఇవ్వకుండానే కొట్టివేసింది.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ హౌరాహౌరీ ప్రచారం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారం హౌరాహౌరీగా సాగుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకెళుతున్నాయి. తాజాగా బీజేపీ తన అభ్యర్థిని ప్రకటించింది. దాంతో ప్రధాన పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులెవరనేది తేలిపోయింది. జూబ్లీహిల్స్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. ఈ ఎన్నికను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటికే నామినేషన్ల పర్వం కొనసాగుతోంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేశారు.

బీఆర్ఎస్ ప్రచార పర్వం..

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతను బీఆర్ఎస్ తమ అభ్యర్థిగా బరిలోకి దింపింది. సానుభూతి పవనాలతోపాటు నియోజకవర్గంలో గోపీనాథ్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ బీఆర్ఎస్ ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రచార బాధ్యతలను పర్యవేక్షిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్నారు. పార్టీ అధినేత కేసీఆర్ మంగళవారం స్వయంగా మాగంటి సునీతకు బీ-ఫామ్, ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.40లక్షల చెక్కును అందజేసి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కాగా బుధవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. ప్రచారానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వస్తారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.

# బీజేపీ ఆఫీస్‌లో బీసీ జేఏసీ నేతల గొడవ



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీసీ జేఏసీ నేతలు ఘర్షణకు దిగారు.ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, రాజ్యసభ సభ్యుడు, బీసీసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఎదుటే ఈ సంఘటన జరిగింది. బీసీ జేఏసీ నాయకులైన సత్యం, కృష్ణ బాహాబాహీకి దిగారు. ఒకరిపై ఒకరు పరస్పరం చేయిచేసుకున్నారు. ఇరువురు నేతల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు అంశంపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఈనెల 18న బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. కాగా ఈ బంద్‌కు మద్దతు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును కలిసేందుకు బీసీ జేఏసీ నేతలతో పాటు ఆర్ కృష్ణయ్య బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బుధవారం వచ్చారు. కాగా ఫొటోలు దిగేక్రమంలో ఇరువురు నేతల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. జూనియర్ అయ్యుండి ఫొటోలుదిగేందుకు ఎలా ముందుకు వెళ్తావంటూ ఒకరిపై ఒకరు అరుస్తూ కొట్టుకునేవరకు వెళ్లారు.ఆ సమయంలో అక్కడే ఉన్న ఆర్ కృష్ణయ్య రంగంలోకి దిగి ఇరువురికి నచ్చజెప్పారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ బీసీల వాదన వినకుండాకోర్టు స్టే ఇచ్చిందని ఆయన వివరించారు. జనాభా లెక్కల అనంతరం బీసీ అభివృద్ధి జరుగుతున్నదన్నారు.ఈ బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ సజావుగా జరగాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సాగు చేసినందున, 148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆన్నారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంట వెంటనే ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి కేంద్రంలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.

# ఈ నెల 17 వ తేదిన ఉట్నూర్ మండలం కొలాంగూడ దంతన్ పల్లి గ్రామం లో అమరజీవి



పోస్టల్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ కీ. శే. కుంరం సూరు 28 వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్ ఆవరణలో ట్రైనీ కలెక్టర్ సలోని, కమిటి సభ్యులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా. ఈ ఆవిష్కరణలో కొడప సోనేరావు , ఆదిమ గిరిజన కొలం సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, కుమ్ర రాజు రాష్ట్ర ఉపాధ్యక్షులు, కుమ్రా జలపతి రావ్ కొలం సంఘం మండల అధ్యక్షులు, మడావి భీంరావ్ కొలం సంఘం నాయకులు, నక్క రాం దాస్ మాదిగ జేసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.




వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాల వారిగా కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు, త్రాగునీరు, తదితర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం తరలింపునకు సరిపడినన్ని లారీలను సమకూర్చుకోవాలని వివరించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, ముగించాలని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, సకాలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు వరి సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణిత గడువులోగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వరి పంట కోతకు స్పందించిన వివరాలపై అధికారులతో చర్చించారు. త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. ఎక్కడా కూడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని చెప్పారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిన కేంద్రాల్లో మళ్ళీ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. ఎక్కడా కూడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని అన్నారు. టార్పలిన్ లు, గన్ని సంచులు సరిపడిన్నని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ఏజెన్సీలు సరిపడినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. లారీలు, కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజరు సుధాకర్, డిఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం లోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ (VMC) సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సందర్భంగా విద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కమిటీ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన విద్యాలయ కార్యకలాపాల సమీక్ష, కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన అన్ని విషయాల పై ప్రిన్సిపాల్ Ashok Atukapuram సమగ్రంగా వివరించారు. విద్యాలయ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చ జరిగింది. పదవ తరగతి విద్యార్థులతో విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి విద్యా సంభందిత లక్ష్యాలు, సన్నద్ధత , ప్రోత్సాహక విషయాల పై పలుసూచనలు ఇచ్చారు.

ఉపాధ్యాయులతో చర్చ:

విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో చర్చించి విద్యా నాణ్యత మెరుగుపరచడం, విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయుల పాత్ర వంటి అంశాలపై సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఈ సమావేశం విద్యాలయ అభివృద్ధి, విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం దోహదపడేలా దిశా నిర్దేశం చేశారు.

# శరవేగంగా నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులు

## 55 కోట్లతో నిర్మితమవుతున్న కలెక్టరేట్‌ల....125 మంది లేబర్లతో నిర్మాణ పనులు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం (I-DOC) ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, పని తీరును పునః పరిశీలించారు. పలు విభాగాలను స్వయంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు మార్గదర్శకాలను అందించారు.

కలెక్టర్ మాట్లాడుతూ,

“సమయానికి పనులు పూర్తి కావడం అత్యంత అవసరం అని నాణ్యతలో రాజీపడకుండా పనులు వేగంగా జరగాలి,” అని పేర్కొన్నారు. హెలిప్యాడ్, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే ఏడాది మార్చి లోగా పూర్తి చేయాలనీ ఆన్నారు. ఈ సందర్భనలో ఆర్ అండ్ బి అధికారి నర్సయ్య, జిల్లా ప్రాజెక్ట్ ఇంజనీర్ లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ‘బోరంచు’ రథసారథ్యంతో జడ్పీ విజయం ఖాయమేనా?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, సంస్థాగత బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (DCC) అధ్యక్షుడి నియామకంపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. జిల్లాలో నెలకొన్న తీవ్రమైన వర్గ పోరును అరికట్టి, క్షేత్రస్థాయిలో పార్టీకి కొత్త ఊపిరి ఇవ్వగల యువ నాయకుడి కోసం గాలించిన అధిష్టానం చూపు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వైపు మళ్లింది. ఆయనకు పగ్గాలు అప్పగిస్తే, ఆయన అనుభవం, దూకుడు, యువతలో ఆయనకున్న పట్టుతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో, ముఖ్యంగా ప్రతిష్టాత్మకమైన జిల్లా పరిషత్ (ZP) చైర్మన్ పీఠాన్ని తిరిగి హస్తం గూటికి చేర్చగలరనే అంచనాలు పార్టీ వర్గాల్లో బలంగా ఉన్నాయి.

# మృతుని కుటుంబానికి అండగా అఖిలరాజు ఫౌండేషన్

మిరుదొడ్డి : అమృత్ తెలంగాణ: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ నర్సింలు కుటుంబానికి అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ అండగా నిలిచారు. మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో పాటి నర్సింలు (32) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి అండగా నిలిచారు. నర్సింహులు కు ఇద్దరు కూతుర్లు హిమత (5), ప్రిన్సి (2), ఉనారు. కుటుంబానికి అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తౌడ సత్యనారాయణ 50కేజీ బియ్యం అందజేశారు.

# గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమం గోడప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్ అభిలాష అభినవ్.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో పశువుల్లో వచ్చే గాలికుంటు వ్యాధి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత టీకాల కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అక్టోబర్ 15వ తేదీ నుండి నెల రోజులపాటు జిల్లాలోని అన్ని మండలాల్లో గాలికుంటు వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. పశువులకు ఉచితంగా టీకాలు వేసి వ్యాధి వ్యాప్తిని అరికట్టడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రత్యేక పశువైద్య బృందాలు ఏర్పాటుచేసి ఇంటింటికీ తిరిగి పశువులకు టీకాలు అందించాలని, కార్యక్రమం ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా సమన్వయంతో అమలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు, పశు యజమానులు ఈ కార్యక్రమానికి చురుకుగా సహకరించాలని, టీకాలు వేయించుకోవడంలో నిర్లక్ష్యం వహించరాదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా పశువైద్యాధికారి రాజేశ్వర్, సహాయ పశు వైద్యాధికారి బాలిక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని 18న బంద్ ను విజయవంతం చేయండి

## నియోజకవర్గ బీసీ జేఏసీ చైర్మన్: పుప్పాల లింబాద్రి



సమావేశంలో మాట్లాడుతున్న పుప్పాల లింబాద్రి

కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 15 కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలోన్యాయవాది పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ బీసీలకు 42%రిజర్వేషన్ను వర్తింప చేయడానికి ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్ 9 తక్షణమే అమలు చేయాలి కాబట్టి తేదీ 18అక్టోబర్‌శనివారంరోజు రాష్ట్ర బీసీ సంఘాల కార్యాచరణ కమిటీ సూచించిన ప్రకారము తెలంగాణరాష్ట్ర బంద్ కు రాజకీయపార్టీలకుఅతీతంగాఆయాపార్టీలలోఉన్న బీసీ నాయకులు అందరూ అన్ని కుల సంఘాలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగాఈ బందులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ చైర్మన్ న్యాయవాదిపుప్పాలలింబాద్రిఅన్ని వర్గాల ప్రజలు, సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు మాజీ ఎంపీపీతోగిటిఅంజయ్యనల్లవెంకటేశ్వర్లుబీసీసంఘజిల్లా బాధ్యులుబొమ్మెల శంకర్ చింతకుంట దేవేందర్ భోగ గంగాధర్ జంగిటి శ్రీధర్ రాంపల్లి బాలరాజ్ దోమకొండ రమేష్ జెట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో ఆర్అండ్‌బీ పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో ఆర్అండ్‌బీ విభాగాధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ప్రతి విభాగానికి సంబంధించిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు త్వరగా వైద్య విద్యను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని వసతులు సిద్ధంగా ఉండాలని, పనులన్నీ నాణ్యవంతంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుతం 270 మంది విద్యార్థులకు వసతి కల్పించగల 154 గదుల బాలుర వసతి గృహం, అలాగే 362 మంది బాలికలకు వసతి కల్పించగల 200 గదుల బాలికల వసతి గృహం నిర్మాణంలో ఉన్నాయని అధికారులు వివరించారు. అదేవిధంగా గెస్ట్ హౌస్, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్‌ల వసతి గృహాలు, ఇతర విభాగాల నిర్మాణాలు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. నిర్మాణ పనుల నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ ఉండాలని, అవసరమైన సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ


ఇంచార్జి ఈఈ నర్సయ్య, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్ష పదవికి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దరఖాస్తు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై చేపట్టనున్న అభిప్రాయ సేకరణకి విచ్చేసిన ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర జేవర్గి ఎమ్మెల్యే శ్రీ అజయ్ సింగ్ నీ మర్యాదపూర్వకంగా కలిసి డీసీసీ అధ్యక్ష నియామకానికి సంబంధించి తన దరఖాస్తును సమర్పించారు. ఒక రైతు బిడ్డగా క్షేత్ర స్థాయి నుండి ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా 2001 నుండి పార్టీ కోసం విశేషంగా పాటు పడుతూ మాజీ మంత్రి స్వర్గీయ రామచంద్రా రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా విధేయతతో పనిచేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్న తనకు పదవి కట్టబెడితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింతగా పటిష్టం చేయడానికికృషిచేస్తానని , ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా పనిచేస్తానని తెలపడం జరిగింది. పదవి కట్టబెడితే చిన్న పెద్ద నాయకులు అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని అటు కేంద్రంతో పాటు ఇటు రాష్ట్రంలో నూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ సీట్లు, పార్లమెంట్ నియోజకవర్గ



గెలుపు కోసం కష్టపడుతానని తెలపడం జరిగింది.

# డ్రగ్స్‌పై అవగాహన.... గురు-శిష్యుల మధుర కలయిక:..యువతకు ప్రేరణాత్మక సందేశం

నిర్మల్ జిల్లా లోకేశ్వరం, అక్టోబర్ 15, అమృత్ తెలంగాణ సమాజంలో వ్యాప్తి చెందుతున్న డ్రగ్స్ మహమ్మారి పట్ల యువతలో అవగాహన కల్పించడం ఇప్పుడు అత్యవసరం. ఈ నేపథ్యంలో, ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జడ్‌పిహెచ్ఎస్ పుస్పూర్ పాఠశాలలో నిర్వహించిన డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం ఒక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమం కేవలం విద్యాబోధనతోనే కాకుండా, గురు-శిష్యుల మధ్య ఉన్న భావోద్వేగ బంధాన్ని కూడా ప్రతిబింబించి, అందరినీ ఆకట్టుకుంది. ప్రసిద్ధ మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ మరియు గాయకుడు తోట లక్ష్మణ్ లాంటి వ్యక్తులు పాల్గొనడం ఈ కార్యక్రమానికి మరింత వన్నె తెచ్చింది.

కార్యక్రమం నేపథ్యం మరియు ఉద్దేశ్యం

ఆనందిత ఫౌండేషన్, ఒక స్వచ్ఛంద సంస్థగా, గత కొన్ని సంవత్సరాలుగా సమాజ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటోంది. ముఖ్యంగా యువతలో డ్రగ్స్ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సంస్థ తన బాధ్యతను నిర్వర్తిస్తోంది. జడ్‌పిహెచ్ఎస్ పుస్పూర్ పాఠశాల, లోకేశ్వరం మండలంలో ఉన్న ఒక ప్రభుత్వ పాఠశాల, ఇక్కడ వందలాది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలను ఎంచుకోవడానికి కారణం, గ్రామీణ ప్రాంతాల్లో డ్రగ్స్ ప్రభావం పెరుగుతున్నది మరియు యువతకు సరైన మార్గదర్శనం అవసరం.

కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 1 గంట వరకు సాగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మరియు సమాజ సేవకులు సుమారు 120 మంది పాల్గొన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక, సామాజిక నష్టాల గురించి వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అంతేకాకుండా, జీవితంలో సానుకూల మార్గాలు ఎంచుకోవడం, లక్ష్యాలు నిర్దేశించుకోవడం వంటి అంశాలపై కూడా దృష్టి సారించారు.

ప్రధాన వక్తలు మరియు వారి సందేశం

కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇంపాక్ట్ ట్రైనర్ మరియు మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్, ప్రసిద్ధ గాయకుడు తోట లక్ష్మణ్, పాల్గొన్నారు. వాడేకర్ లక్ష్మణ్, ఒక ప్రముఖ మోటివేషనల్ స్పీకర్‌గా, డ్రగ్స్ వినియోగం వల్ల జీవితాలు నాశనమయ్యే వివిధ ఉదాహరణలు పంచుకున్నారు. "డ్రగ్స్ క్షణిక ఆనందాన్ని ఇచ్చినా, అది శాశ్వత నష్టాన్ని మిగులుస్తుంది. మెదడు, శరీరం, కుటుంబం – అన్నీ నాశనమవుతాయి. బదులుగా, వ్యాయామం, పుస్తకాలు, స్నేహితులతో సమయం గడపడం వంటి ఆరోగ్యకర మార్గాలు ఎంచుకోండి" అని వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

తోట లక్ష్మణ్, ఒక ప్రముఖ గాయకుడిగా, తన హృదయస్పర్శి పాటలతో కార్యక్రమాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. "జీవితం ఒక సంగీతం లాంటిది, డ్రగ్స్ అది ధ్వంసం చేస్తాయి" అంటూ, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశం ఇచ్చే పాటలు పాడారు. వారి పాటలు విద్యార్థులను ఉర్రూతలూగించాయి మరియు అవగాహనను మరింత లోతుగా చేర్చాయి.


గురు-శిష్య బంధం: భావోద్వేగ హైలైట్

కార్యక్రమంలో అత్యంత హృదయస్పర్శి అంశం గురు-శిష్యుల మధ్య ఉన్న బంధం. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాశ్ గౌడ్, తన మాటల్లో భావోద్వేగాన్ని చూపారు. "వాడేకర్ లక్ష్మణ్ నా తొలి విద్యార్థి. 1995 నుండి 2000 వరకు భైంసా మండలం బిజ్జూర్ ప్రాథమిక పాఠశాలలో నా మొదటి పోస్టింగ్‌లో, లక్ష్మణ్ మొదటి తరగతి నుండి ఐదవ తరగతి వరకు నా విద్యార్థిగా ఉన్నాడు. ఆ రోజుల్లో అతను చాలా చురుగ్గా, బుద్ధిమంతుడిగా ఉండేవాడు. ఈ రోజు అతను మోటివేషనల్ స్పీకర్‌గా విజయవంతమైన వ్యక్తిగా చూడటం నాకు గర్వకారణం" అని చంద్రప్రకాశ్ గౌడ్, తెలిపారు.

ఈ గురు-శిష్య బంధం కార్యక్రమానికి మరింత భావోద్వేగాన్ని జోడించింది. చంద్రప్రకాశ్ గౌడ్, రిటైర్మెంట్‌ను పురస్కరించుకొని, వాడేకర్ లక్ష్మణ్, తన గురువుకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ నెల 31న జరగనున్న రిటైర్మెంట్ కార్యక్రమానికి



తోటి ఉపాధ్యాయులతో గురువుకు మెమొంటో తో సన్మానిస్తున్న దృశ్యం



గురు శిష్యుల బంధం

ముందస్తు సన్మానంగా ఇది జరిగింది. వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, "నా గురువు చంద్రప్రకాశ్ గౌడ్, నాకు జీవిత పాఠాలు నేర్పారు. ఆయన బోధనలు లేకపోతే నేను ఈ స్థాయికి రాలేదు. ఈ సత్కారం నా గురువుకు చిన్న బహుమతి మాత్రమే" అని అన్నారు. ఈ సన్నివేశం అందరి కళ్లలో నీళ్లు తిరిగేలా చేసింది.

డ్రగ్స్ దుష్ప్రభావాలు:

వివరణాత్మక అవగాహన

కార్యక్రమంలో డ్రగ్స్ వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి సవివరంగా చర్చించారు. మరిజువానా, కొకైన్, హెరాయిన్ వంటి డ్రగ్స్ మెదడు కణాలను ధ్వంసం చేస్తాయని, మానసిక ఆరోగ్య సమస్యలు, డిప్రెషన్, ఆత్మహత్యలకు దారితీస్తాయని వక్తలు వివరించారు. శారీరకంగా హృదయ సమస్యలు, కాలేయ నష్టం, రోగనిరోధక శక్తి తగ్గడం వంటివి జరుగుతాయి. సామాజికంగా కుటుంబాలు చెదిరిపోతాయి, ఉద్యోగాలు పోతాయి, నేరాలు పెరుగుతాయి అని ఉదాహరణలతో చెప్పారు.

విద్యార్థులు ఇంటరాక్టివ్ సెషన్‌లో ప్రశ్నలు అడిగారు. "డ్రగ్స్‌కు ఎలా దూరంగా ఉండాలి?" అనే ప్రశ్నకు, వక్తలు "స్నేహితుల ఒత్తిడికి లొంగకండి, లక్ష్యాలు నిర్దేశించుకోండి, స్పోర్ట్స్‌లో పాల్గొనండి" అని సలహా ఇచ్చారు.

ఇతర పాల్గొన్నవారు మరియు ప్రభావం

కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు నరేందర్, టీచర్ నాగన్న, ఇతర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నరేందర్, మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలల్లో రెగ్యులర్‌గా జరగాలి. డ్రగ్స్ సమస్యను మూలాల నుండి పరిష్కరించాలి" అని అన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులపై గాఢమైన ప్రభావం చూపింది. చాలామంది విద్యార్థులు "మేము డ్రగ్స్‌కు దూరంగా ఉంటాం" అని ప్రతిజ్ఞ చేశారు. గురు-శిష్య బంధం గురించి తెలుసుకుని, ఉపాధ్యాయుల పట్ల గౌరవం పెరిగింది.

ప్రేరణాత్మక సందేశం

ఈ కార్యక్రమం డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశాన్ని బలంగా చాటింది మరియు గురు-శిష్య బంధం యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పింది. ఆనందిత ఫౌండేషన్ ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహించాలని ప్రణాళికలు వేస్తోంది. సమాజంలో యువతను సరైన మార్గంలో నడిపించడం అందరి బాధ్యత. ఈ కార్యక్రమం అందరికీ ప్రేరణాత్మకంగా నిలిచిపోతుంది.

# మారుతున్న కాలంతో పాటు పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ జైనథ్ మండలంలోని ఆడ జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో ఆశా ఫర్ ఎడ్యుకేషన్ సహకారంతో ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,80,000 విలువగల స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేశారు బుధవారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఈ స్మార్ట్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం స్మార్ట్ యుగం కొనసాగుతుందని దానికి అనుగుణంగా విద్యార్థులు కంప్యూటర్ శిక్షణలు తీసుకోవాలన్నారు. వారికి ఉపయోగపడేలా ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్మార్ట్ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పుస్తకాలంలో ప్రతి పోటీ పరీక్ష ఆన్లైన్లోనే కొనసాగుతుందన్నారు. అదే దిశగ విద్యార్థులు ఇప్పటినుంచే ఎదగాలన్నారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన స్మార్ట్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ శ్రీనివాస్, పాఠశాల హెచ్ఎం గుణవంత్, ఏకలవ్య ఫౌండేషన్ కోశాధికారి సతీష్ దేశ్పాండే, ప్రోగ్రాం మేనేజర్ ప్రశాంత్, ట్రస్టీలు దిగంబర్, రామ్ రెడ్డి, బిజెపి నాయకులు లాలా మున్నా. గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లు లేని పేదలకు సొంతింటి కలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ వాటాతో ఇండ్లను మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పాయల్‌నీ శంకర్ అన్నారు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బుధవారం మహాలక్ష్మి వాళ్ళలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇండ్ల నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ కేంద్రా రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్లను అందిస్తున్నానన్నారు దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల 50 లక్షల ఇండ్ల నిర్మాణాలే లక్ష్యంగా కేంద్రం ముందుకు సాగుతుందన్నారు చిట్టచివర వరసలో పేదోడికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు పదేళ్ల క్రితం పేదలకు కావలసిన ఇళ్లను ఇస్తామని కేంద్రం చెప్పినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ వాటాతో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇళ్లను అందిస్తున్నామన్నారు దాదాపు 1400 మంది నుంచి 1500 ఇండ్ల మంజూరు చేసుకొని పన్నెండు వందల ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు ఇల్లు మంజూర ఇంకా ప్రారంభం కానీ



వాటిపై అధికార అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి పనులను ప్రారంభించాలన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నజీర్ బిజెపి నాయకులు మహేందర్ లాలమున్న జోగు రవి . భీమ్సేన్ రెడ్డి రాకేష్.. స్వప్నిల్ ఆకాష్ కేశవ్ విశాల్ జైపాల్. తదితరులు పాల్గొన్నారు

# సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

## జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

## నాలుగైదు రోజుల్లో కొనుగోళ్లు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రి

హైదరాబాద్ అక్టోబర్ 15 అమృత్ తెలంగాణ మార్కెట్ లో సోయాపంటకు ధర లేక రైతులు భారీ స్థాయి లో నష్టపోతున్నారని తక్షణమే ప్రభుత్వం సోయాకొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతంగానికి మద్దతు ధర కల్పించాలని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వినతి పత్రాన్ని అందించారులి. బీజే ఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబులతో కలిసి వెళ్లి అయన హైదరాబాద్ లో ఇంచార్జి మంత్రి ని కలిశారు. ఇప్పటికే ఆలస్యం అయిందని తక్షణమే కొనుగోళ్ల కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గం లో రైతులు పెద్ద మొత్తం లో సోయా పంటను పండిస్తారని ఇంచార్జి మంత్రి కి వివరించారు. ఆదే విధంగా భారీ వర్షాలతో నష్టపోయిన రైతంగాన్ని అదుకోవాలన్నారు. నాలుగైదు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


మంత్రి జూపల్లి కృష్ణారావు కు వినతి పత్రం అందజేస్తున్న బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్,

అవుతాయని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యేలా ఎమ్మెల్యే గత నాలుగైదు రోజులుగా హైదరాబాద్ లోనే మకాం వేసి మంత్రులకు అధికారులకు సమస్యను విన్నవించారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

బెజ్జంకి :అమృత్ తెలంగాణ: జిల్లాలో సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నామని రైతులేవ్వరూ దళారుల వద్దకు వెళ్లి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యం అమ్ముకోవాలని..బ్యాంక్ అకౌంట్,ఫోన్ నెంబర్ లింక్, ఆధార్ అప్డేట్ చేసుకుంటే పేమెంట్ లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రావని కలెక్టర్ హైమావతి రైతులకు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఏఎంసీ యందు ఐకేపీ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ హైమావతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందుల తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను అధేశించారు.త్వరితగతిన వరిధాన్యం తరలించడానికి రైస్ మిల్లలను కేటాయించాలని డీసీఎస్ఓను అధేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కలెక్టర్ హైమావతి సూచించారు.మండల కేంద్రంలో పలువురు లబ్దిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు.బిల్లులు వస్తున్నాయాంటూ లబ్దిదారులను కలెక్టర్ ఆరా తీశారు.

# 18న రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయాలి

– బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ పిలుపు



జగిత్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 15 ఈనెల 18న బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేస్తే, సదరు జీవో పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని, రాష్ట్ర ఎన్నికల్లో హైకోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా చేపడుతున్న బంద్ కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంపూర్ణంగా మద్దతు తెలిపాలని, బీసీ కుల సంఘాల నాయకులంతా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శివ మహాయోగి ఫౌండేషన్ ద్వారా క్రికెట్ క్రీడాకారులకు జెర్సీల పంపిణ



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ అక్టోబర్ 15 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం బర్దిపుర్ గ్రామ శివమహాయోగి ఫౌండేషన్ చైర్మన్ సోంతి మెహన్ యోగి బుధవారం గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు 11 జెర్సీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలతో మానసిక ప్రశాంతత ఉంటుందని, విద్యార్థులు, వృద్ధులు, యువకుల కోసం ఫౌండేషన్ ద్వారా పూర్తి సహకారం అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## దుబాయ్ లో వాల్గొండ తండా వాసి మృతి



మల్లాపూర్ అమృత్ తెలంగాణ అక్టోబర్ 15 మండలంలోని వాల్గొండ తాండాకు చెందిన లఖావత్ రమేష్ దుబాయిలోని షార్జాలో మరణించారు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు సుఖీభవ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్కెనపల్లి నాగరాజ్, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరి కమిటీ వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి ద్వారారాష్ట్ర ముఖ్యమంత్రిదృష్టికితీసుకెళ్లారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్యాల పీఎస్ ను ఆకస్మిక తనికి చేసిన ఎస్పీ అశోక్ కుమార్



మల్యాల అమృత్ తెలంగాణ అక్టోబర్ 15 జగిత్యాల జిల్లా మల్యాల పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, ఆయన స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలు, రిజిస్టర్ లను పరిశీలించి, సిబ్బంది పనితీరును అంచనా వేశారు. ఈ తనిఖీలో డీఎస్పీ రఘు చందర్, మల్యాల సిఐ రవి, ఎస్ఐ నరేష్ తో పాటు ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉందా లేదా అని ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.

## కోరుట్ల అభివృద్ధి కోసం నిధులు

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన జువ్వాడి నర్సింగరావు



బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేయగా, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## చనిపోయాడనుకొని అంత్యక్రియలు బతికే ఉన్నాడని షాక్!



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖాపూర్ గ్రామంలో వింత ఘటన జరిగింది. వైద్యం కోసం వరంగల్, కరీంనగర్ ఆసుపత్రులకు తీసుకెళ్లిన తనుగుల శ్రీనివాస్ ఇంటికి తిరిగి వచ్చాక అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు చనిపోయాడని భావించారు. అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా, శ్రీనివాస్‌పై చెమటలు గమనించి, నాడి చూస్తే బతికే ఉన్నాడని నిర్ధారించారు. వెంటనే వైద్యులను పిలిపించి పరీక్షించగా, అతను బతికే ఉన్నాడని తేలింది. దీంతో కుటుంబ సభ్యులు షాక్‌కు గురై, అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. చనిపోయాడని వాట్సాప్‌లో స్టేటస్‌లు పెట్టిన బంధువులు వాటిని తొలగించుకున్నారు

## బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని 18న బంద్ ను విజయవంతం చేయండి

### నియోజకవర్గ బీసీ జేఏసీ చైర్మన్: పుప్పాల లింబాద్రి

కోరుట్ల అమృత్ తెలంగాణ అక్టోబర్ 15 కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో న్యాయవాది పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ను వర్తింప చేయడానికి ప్రభుత్వం ప్రకటించిన జీవో నెంబర్ 9 తక్షణమే అమలు చేయాలి కాబట్టి తేదీ 18 అక్టోబర్ శనివారం రోజు రాష్ట్ర బీసీ సంఘాల కార్యాచరణ కమిటీ సూచించిన ప్రకారము తెలంగాణ రాష్ట్ర బంద్ కు రాజకీయ పార్టీలకు అతీతంగా ఆయా పార్టీలలో ఉన్న బీసీ నాయకులు అందరూ అన్ని కుల సంఘాలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఈ బందులో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ చైర్మన్ న్యాయవాది పుప్పాల లింబాద్రి అన్ని



సమావేశంలో మాట్లాడుతున్న పుప్పాల లింబాద్రి

వర్గాల ప్రజలు, సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు మాజీ ఎంపీపీ తోగిటి అంజయ్య నల్ల వెంకటేశ్వర్లు బీసీ సంఘ జిల్లా బాధ్యులు బొమ్మెల శంకర్ చింతకుంట దేవేందర్ భోగ గంగాధర్ జంగిటి శ్రీధర్ రాంపల్లి బాలరాజ్ దోమకొండ రమేష్ జెట్టి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాలుగా మంచానికే పరిమితం


### బాధ్యత మరవక సేవ చేస్తూ ఆదర్శంగా నిలచిన కుటుంబం

మెట్ పల్లి అమృత్ తెలంగాణ అక్టోబర్ 15 కన్నవాళ్ళను కనికరం లేకుండా అనాదాశ్రామాల్లో వదిలేస్తున్న ఈ కాలంలో వేంపేట్ గ్రామానికి చెందిన శ్రీరాముల నర్సమ్మ అనే వృద్ధురాలు గత 10 సంవత్సరాలుగా మంచానికే పరిమితమై లేవలేని స్థితిలో ఉంటే కొడుకు, కోడలు నారాయణ మనుమల్లు రాము,ప్రతీప్ లు సపర్యలు చేస్తున్నారు. ఈరోజు వినూత్నంగా నాలుగు చక్రాల బండిపై కుర్చీ లాగా తయారుచేసి ఊరు మొత్తం తిప్పారు.అందరి సన్నిహితుల ఇళ్లకు తీసుకెళ్లి అందరితో మాట్లాడించారు.చివరిగా వాళ్ళ కూతురు ఇంటికి కూడా తీసుకెళ్లి అక్కడే భోజనం చేపించి తీసుకోచ్చారు.కని, పెంచి ప్రయోజకులని చేసిన తల్లి తండ్రులనే కసురుకుని ఎప్పుడు పోతారా అని ఎదురు చూసే వంటి వారు ఉన్న ఇప్పటి సమాజంలో ఇటువంటి వారు ఉండటం చాలా అరుదు.వీరు వాళ్ళ నాయనమ్మని చూసుకునే తీరు అందరికి ఆదర్శప్రాయం అని వారికి వేంపేట్ గ్రామస్తులు, ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ అభినందనలు తెలియజేస్తున్నారు.



బండిపై కూర్చోబెట్టి ఊరు చూపిస్తున్న కుటుంబ సభ్యులు

## హిట్టొచ్చినా ఛాన్సుల్లేవ్.. హీరోయిన్‌ని టార్గెట్ చేసారా?



పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? పరిశ్రమలో మేల్ డామినేషన్ ని ప్రశ్నించే నటీమణులకు అవకాశాలు దాదాపు లేనట్టే. ఎదురు దాడికి దిగడం, నిలదీయడం వంటివి సమస్యలను సృష్టిస్తాయి. సృజనాత్మక పరిశ్రమలో చాలా లౌక్యం అవసరం. అలాంటి వారికి మాత్రమే మనుగడ ఉంటుంది. కానీ అందుకు భిన్నంగా రచ్చ చేసే నటీమణులను ఇండస్ట్రీ టార్గెట్ చేస్తుంది. అలాంటి ఒక సమస్యను మలయాళ పరిశ్రమలో పార్వతి తిరువోతు ఎదుర్కొన్నారా? అంటే.. అవుననే తన నుంచి సమాధానం. పార్వతి తిరువోతు వరుసగా హిట్ సినిమాల్లో నటిస్తోంది. అయినా అవకాశాలు రావడం లేదు. దీనికి కారణమేమిటి? అని ప్రశ్నిస్తే... ఎంపికల విషయంలో సెలక్టివ్ గా ఉండటం ఒక కారణమైతే, కొందరు హీరోలతో తాను నటించనని చెప్పడం మరో కారణమని కూడా పార్వతి స్వయంగా తెలిపారు. అలాగే మలయాళ చిత్ర పరిశ్రమలో తాను ఎదుర్కొన్న ఇతర సవాళ్ల గురించి బహిరంగంగా చర్చించారు. విజయాలు అందుకున్నా.. పరిమితంగానే అవకాశాలొస్తున్నాయి. కొందరు నటులతో నేను నటించలేదు. దానివల్ల వాళ్లు అవకాశాలివ్వరు.. అని పార్వతి అన్నారు. తాను కూడా వారితో పనిచేయడానికి ఆసక్తి చూపడం లేదు. తన కంటూ కొన్ని నిబంధనలు ఉన్నాయని అంగీకరించింది. కొందరిని కాదనుకునే కొనసాగాలనే తన నిర్ణయంలో స్థిరంగా ఉన్నానని తెలిపారు. కొన్ని ఎదురు దెబ్బలు, అవకాశాల్లేకపోవడం కూడా స్వావలంబన వైపు ఆలోచించేలా చేసాయని పార్వతి అన్నారు.ˇకుల్ అవకాశాలు కోల్పోవడం గురించి తాను ఇంతకుముందు కూడా మాట్లాడానని చెప్పిన పార్వతి.. అది ఇప్పటికీ ఒక కీలకమైన సమస్యగానే ఉందని అన్నారు. పరిశ్రమలో ఒకరిని సైలెంట్ చేయడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలలో ఒకటి వారికి పని లేకుండా చేయడం అని తాను నమ్ముతోంది. అవకాశాలు లేకుండా ఎవరైనా నటీనటులు స్కిల్‌ని పెంచుకోలేరని పార్వతి అన్నారు. తమిళం, తెలుగు, హిందీ చిత్రాలలో నటించినా.. మలయాళంలో తనకు లభించిన అవకాశాలు తాను ఊహించిన దానికంటే చాలా తక్కువగా ఉన్నాయని పార్వతి వివరించింది. నేను కొందరితో నటించలేదు. వారు సహజంగానే అవకాశాలివ్వరు. కేవలం హీరోలే కాదు సాంకేతిక నిపుణులు కూడా అవకాశాలు రాకుండా చేస్తారని పార్వతి అన్నారు.

## ప్రముఖ నటుడిని పెళ్లాడిన టాలీవుడ్ హీరోయిన్

ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో అడివి శేష్ సరసన నటించింది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్, నారా రోహిత్ లాంటి యువహీరోల చిత్రాల్లోను నటించింది. ఇప్పుడు ఈ బ్యూటీ ప్రముఖ బాలీవుడ్ నటుడిని పెళ్లాడింది. అతడితో కొన్నేళ్లుగా డేటింగ్‌లో ఉన్న ప్రియా ఎట్టకేలకు పెళ్లితో సెటిలైంది. ప్రియా ఇంతకీ ఎవరిని పెళ్లాడింది? అంటే...! జన్నే తు యా జానే నా, ధోబీ ఘాట్, బాఘి 2, దమ్ మారో దమ్ వంటి చిత్రాలలో తన పాత్రలతో యువతరంలో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న ప్రతీక్ బబ్బర్ బాలీవుడ్‌లో అత్యంత పాపులర్ నటులలో ఒకరు. అతడు ప్రియా బెనర్జీతో చాలా కాలంగా డేటింగ్‌లో ఉన్నాడు. ప్రేమికులరోజున (14 ఫిబ్రవరి 2025న) నటి ప్రియా బెనర్జీని వివాహం చేసుకున్నాడు. ఈ జంట తమ వివాహాన్ని ధృవీకరిస్తూ కొన్ని పెళ్లి ఫోటోలను షేర్ చేయగా అవి వైరల్ గా మారుతున్నాయి. దివంగత నటి స్మితా పాటిల్ ఇంటి వెలుపల మీడియాను ఈ జంట పలకరించారు. ప్రతీక్ ఇంట్లోనే వివాహ వేడుక జరిగింది. ఇటీవల నవ వధువు ప్రియా బెనర్జీ తన ఇన్‌స్టాలో పెళ్లికి సంబంధించిన కొన్ని గ్లింప్స్‌ను షేర్ చేసారు. ఈ పెళ్లిలో ప్రతీక్ బబ్బర్ పెళ్లి మండపానికి వచ్చి ఆచారాల కోసం తన పక్కన కూర్చోవడం చూసి ప్రియా భావోద్వేగానికి గురైన క్షణానికి సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. వివాహానంతరం నవవధూవరులు పార్టీ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ప్రతీక్ – ప్రియా పెళ్లిలో ఎంపిక చేసిన అతిథులు.. సన్నిహితులు, కుటుంబ సభ్యుల నుండి శుభాకాంక్షలను అందుకున్నారు. వేదికపై పాటల కార్యక్రమం ఆకట్టుకుంది. రకుల్ ప్రతీక్ బబ్బర్ పాపులర్ సినీకుటుంబం నుంచి వచ్చిన నటవారసుడు. రాజ్ బబ్బర్ – దివంగత నటి స్మితా పాటిల్ దంపతుల కుమారుడు. అతడి తల్లి ప్రసవ సమస్యల కారణంగా మరణించడం ఒక విషాదం. తన తల్లితో సమయం గడపకపోయినా ప్రతీక్ ఎల్లప్పుడూ ఆమెపై ఎంతో ప్రేమాభిమానాలను చాటుకుంటూనే ఉన్నాడు.



పెళ్లిలోను తన తల్లిని సంస్మరిస్తూ నివాళులర్పించాడు. ఈ పెళ్లిలో, తరుణ్ తహిలియాని రూపొందించిన కస్టమ్ వివాహ దుస్తులలో నవవధూవరులు కనిపించారు. ఎంత వస్తే హిట్? టాలీవుడ్ లో ప్రియా జోరు: టాలీవుడ్ లో పలు చిత్రాల్లో తనదైన అందం, నటనతో ఆకట్టుకుంది ప్రియా బెనర్జీ. సందీప్ కిషన్ చిత్రంలో నటించింది. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ గ్లామరస్ పాత్రలో ఆకట్టుకుంటుంది. ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడివి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియాలలోను స్పీడ్ గా ఉంది.

## తండేల్ కు మరో వారం కలిసొచ్చిందిగా!

ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య ఇప్పుడు తండేల్ సినిమా సక్సెస్ తో ఫుల్ జోష్ మీదున్నాడు. చైతన్య హీరోగా నటించిన తండేల్ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్వరం గ్రామానికి చెందిన కొందరి మత్స్యకారుల జీవితంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతుంది. రూ.100 కోట్ల మార్క్ దిశగా పరుగులెడుతున్న తండేల్ సినిమాకు పోటీ ఏమీ లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి రన్ తో కొనసాగుతుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బ్లాక్ బస్టర్ తండేల్ సినిమాకు మరో అంశం బాగా కలిసొస్తుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా నిన్న తెలుగులో రెండు సినిమాలు రిలీజ్ అయ్యాయి. అవి బ్రహ్మ ఆనందం మరియు విశ్వక్ సేన్ లైలా సినిమాలు. అయితే ఈ రెండు సినిమాలకూ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ రాలేదు. బ్రహ్మ ఆనందం యావరేజ్ అంటుంటే,



లైలాను మాత్రం డిజాస్టర్ గా తేల్చేశారు. దీంతో ఈ అంశం తండేల్ కు కలిసిరానుంది. బాలీవుడ్ నుంచి ఛావా రిలీజైనప్పటికీ ఆ ఎఫెక్ట్ టాలీవుడ్ లో పెద్దగా ఉండదు. ఎలాగూ తెలుగు ఆడియన్స్ సపరేట్ గా ఉంటారు కాబట్టి బాలేని సినిమాలైన బ్రహ్మ ఆనందం, లైలా సినిమాలకు వెళ్లడం కంటే అవసరమైతే మరోసారైనా తండేల్ సినిమాకే వెళ్తారు. మొత్తానికి ఈ రెండు సినిమాలకు మంచి టాక్ రాకపోవడంతో క్రమంగా తండేల్ కు టికెట్ సేల్స్ పెరుగుతున్నాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

## బాలీవుడ్ రొమాంటిక్ మూవీలో శ్రీలీల



ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్‌లో పెళ్లి సందడి సినిమాతో మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ శ్రీలీల. ప్రస్తుతం టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్‌లో యంగ్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తున్న శ్రీలీల ఇటీవలే తమిళ్‌లో శివ కార్తికేయన్ హీరోగా రూపొందుతున్న పరాశక్తి సినిమాలో హీరోయిన్‌గా ఎంపిక అయ్యింది. కోలీవుడ్‌లో మొదటి సారి నటించబోతున్న ఈ అమ్మడు త్వరలోనే హిందీలోనూ ఈ అమ్మడు ఒక సినిమాను చేయబోతుంది. ఆ సినిమాకు సంబంధించిన ప్రకటన త్వరలోనే వచ్చే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. కంటే ముందు నాగీ మరో చిత్రమా? బాలీవుడ్‌లో రొమాంటిక్ మ్యూజికల్ ఆషికి ఫ్రాంచైజీకి మంచి క్రేజ్ ఉంది. ఇప్పటి వరకు వచ్చిన రెండు పార్ట్‌లు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇటీవల ఆషికి 3 సినిమాను ప్రకటించారు. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో ఆషికి 3 సినిమా రూపొందబోతుంది. ఇప్పటికే స్క్రిప్ట్ వర్క్ పూర్తి అయ్యి షూటింగ్ ప్రారంభం అయిందనే వార్తలు వస్తున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com